# మనం
# మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

ఆదివారం | 27 | ఏప్రిల్ | 2025    పేజీలు: 7




యుజిసి నీట్ పరీక్షను

## పకడ్బందీగా నిర్వహించాలి

-కేంద్ర విద్యాశాఖ, ఎన్.టి.ఏ. అధికారులు

-వీడియో కాన్ఫరెన్స్‌లో హాజరైన జిల్లా కలెక్టర్ మను చౌదరి

2



# భూభారతి చట్టంతో అధికారాల వికేంద్రీకరణ

పారదర్శకత, జవాబుదరితనమే భూ భారతి చట్టం ముఖ్య ఉద్దేశం

రైతులకు అత్యంత ప్రతిష్టాత్మకమైనది భూభారతి చట్టం

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




సంగారెడ్డి ఏప్రిల్ 26 మనం న్యూస్ ప్రతినిధి..భూ భారతి ( భూమి హక్కుల చట్టం- 2025) ను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. పటాన్ చేరు మండలం కేంద్రంలోని అంబేద్కర్ ఫంక్షన్ హాల్, రామచంద్రాపురం లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్, అమీన్పూర్ మండలం సంబంధించి బాలాజీ కన్వెన్షన్ హాల్లో భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో కలెక్టర్ పాల్గొన్నారు. పతాన్ చెరువు అంబేద్కర్ ఫంక్షన్ హాల్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా భూభారతి- నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ భూభారతి చట్టంతో అధికారుల వికేంద్రీకరణ జరిగిందని, పారదర్శకత జవాబుదారితనమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు. భూసమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం - 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరాలన్నారు. రైతులు, ప్రజల

-మిగతా 2లో



పవిత్ర స్థలాలు సీసీ కెమెరాలు

## ఏర్పాటు చేసుకోవాలి

శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

సంగారెడ్డి ఏప్రిల్ 26 మనం న్యూస్ ప్రతినిధి.. కులమతాలకు చెందిన పవిత్ర స్థలాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల దృష్ట్యా వివిధ కులాల మతాలకు చెందిన పవిత్ర స్థలా ల్లో కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలియజేశారు జిల్లాలోని గుడులు మసీదులు చర్చిలు ఇతర కులా సంఘాల వద్ద అత్యాధునిక హై రీజ లుషన్ సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సీసీ కెమెరాలు నేరాలను నివారించడంలో నీ కాదు జరిగిన నేరాలను ఛేదించడంలో ఎంతో

-మిగతా 2లో

# పేద ముస్లింల జీవన ప్రమాణం పెంచేందుకే చట్ట సవరణ

– ఎమ్మెల్సీ మల్క కొమురయ్య

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 26, మనం న్యూస్: పేద ముస్లింల జీవన ప్రమాణాల పెంపే వక్స్ సవరణ చట్టం ముఖ్య ఉద్దేశ్యమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమురయ్య అన్నారు. వక్స్ చట్టం-2025పై జిల్లా కేంద్రంలోని ఎన్జీవో భవన్లో శనివారం బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. 1954లో వక్స్ చట్టం రూపుదిద్దుకోగా 1994లో వక్ఫ్ చట్టంలో సెక్షన్ 40 తీసుకవచ్చారని తెలిపారు. సెక్షన్ 40ని కొందరూ దుర్వినియోగం చేయడం వలన సివిల్ వివాదాలు తలెత్తాయన్నారు. ఈ విషయాన్ని సచార్ కమిటీ రిపోర్టు తెలతెల్లం చేసిందన్నారు. సచార్ కమిటీ రిపోర్టు ప్రకారమే ప్రధాని మోడీ వక్స్ సవరణ చట్టం తీసుకవచ్చారని తెలిపారు. చట్టం అమలైతే పేద ముస్లింలకు విద్య, ఉపాధి రంగాలతో పాటు జీవన ప్రమాణాల పెంపుకు దోహదపడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని బదనం చేసే కుట్రలను ముస్లింలు గమనించాలన్నారు. వక్స్ సవరణ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, పార్టీ నాయకులు వంగ రాంచంద్రారెడ్డి, చింత సంతోష్, విద్యాసాగర్, తుంగ కనకయ్య తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






2

హిందువులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ

## నిరసన ర్యాలీ

హిందూ సంఘాల నాయకులు

# భూభారతి చట్టంతో అధికారాల వికేంద్రీకరణ

మొదటి పేజీ తరువాయి

మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చరాని , భూ సమస్యలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగింది అన్నారు. భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వం భూ భారతి చట్టంతోపాటు, నియమ నిబంధనలు ఒకేసారి తయారు చేసిందని, రికార్డుల నిర్వహణ, సవరణ, రిజిస్ట్రేషన్ ,మ్యుటేషన్, సాదా బైనామ ,పోతి,వంటి అంశాలను కలెక్టర్ వివరించారు . ధరణిలోని సమస్యలను దృష్టిలో ఉంచుకొని రైతుల సంక్షేమం కోసం తీసుకువచ్చిన భూ భారతి చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.

జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్



సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు అందిస్తామన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని కలెక్టర్ అన్నారు. ప్రజలందరికీ ఉచిత న్యాయ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంతకు ముందు ఉన్న చట్టం లో కోల్పోయిన హక్కులు, కొత్త చట్టంలో ఎలాంటి హక్కులపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, ఆర్డీవో రవీందర్ రెడ్డి, పటాన్చెరు, అమీన్పూర్, రామచంద్రపురం మండలాల తాసిల్దారులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, రైతులు రైతు సంఘ నాయకులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు .



## యువ జర్నలిస్టు మృతి పట్ల సంతాపం

సంగారెడ్డి ఏప్రిల్ 26 మనం న్యూస్ ప్రతినిధి : సంగారెడ్డి యువజన లిస్టు సంజయ్ మృతి పట్ల తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ సంగారెడ్డి జిల్లా శాఖ తీవ్ర సంతాపం తెలిపింది జిల్లా శాఖ అధ్యక్షుడు బండారి యాదగిరి మాట్లాడుతూ ఎంతో భవిష్యత్తు కలిగిన యువ జర్నలిస్టు హఠాన్మరణం చెందడం బాధాకరమని పేర్కొన్నారు నిరుపేద కుటుంబంలో నుంచి వచ్చి సామాజిక సేవ చేయాలన్న ఆకాంక్షతో జర్నలిజం వృత్తిలోకి సంజీవ వచ్చాడని తెలిపారు అనేక సమస్యలను వెలికి తీసి వాటి పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు అనేక పరిశోధనాత్మక కథనాలను రాయడంతో పాటు మానవతా విలువలను చాటిచెప్పే వార్తలను సంజీవ్ రాశాడని అన్నారు అయితే అలాంటి యువజన లిస్టు ఆకస్మికంగా తీవ్రంగా గాయపడి మృతి చెందడం సంగారెడ్డి జర్నలిస్టులోకానికి తీరని లోటుగా పేర్కొన్నారు అతని ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు భగవంతుడు ఈ కష్టకాలంలో సంజీవ్ కుటుంబానికి ధైర్యాన్ని కలిగించాలని ప్రార్థించారు తమ యూనియన్ సంజీవ్ కుటుంబానికి అండగా ఉంటుందని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కె పైసల్ పేర్కొన్నారు ఎంతో భవిష్యత్తు కలిగిన సంజీవ్ మరణం తీరని లోటుగా పేర్కొన్నారు జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ కూడా సంతాపం తెలిపారు పలువురు జర్నలిస్టులు సంజీవ్ మృతి పట్ల బాధను వ్యక్తం చేశారు.

## హిందువులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ నిరసన ర్యాలీ

**హిందూ సంఘాల నాయకులు..**




సదాశివపేట ఏప్రిల్ 26. (మనం న్యూస్) :- జమ్మూ కాశ్మీర్ లోని పెహల్గాంలో హిందువులపై ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ శనివారం సదాశివపేటలో హిందూ సంఘాల నాయకులు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్రదాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి రెండు నిమిషాలు శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఉగ్రవాదులు ప్రత్యేకంగా హిందువులను లక్ష్యంగా పెట్టుకొని దాడి చేసి చంపడం దారుణమని అన్నారు. ముందుగా మాణిక్ ప్రభు మందిర్ నుండి ప్రారంభమైన నిరసన ర్యాలీ పట్టణ పురవీధుల గుండా గాంధీ చౌక్ ,శాస్త్రి రోడ్, బసవేశ్వర మందిరం మీదగా స్థానిక పోలీస్ స్టేషన్ వరకు నిర్వహించి, అనంతరం సిఐ మహేష్ గౌడ్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు, హిందూ సంఘాల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పవిత్ర స్థలాలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ఉపయోగపడతాయని అన్నారు. మత సంప్రదాయాలను ఒకరినొకరు గౌరవించుకున్న కూడా మతసామరస్యం నెలకొంటుందని జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసులకు సహకరించవలసిందిగా సూచించారు వాస్తవాలను తెలుసుకోకుండా ప్రజలను రెచ్చగొట్టే విధంగా తప్పుడు సమాచారాలు చేస్తూ ప్రజాశాంతికి భంగం కలిగిస్తే ఎంతటి వారైనా వీక్షించేది లేదని అట్టి వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా శాంతిభద్రతల సమస్యలను తలెత్తే సంఘటనలు ఎదురైనప్పుడు వెంటనే సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాల్సిందిగా లేదా 100 డైల్ చేయాలని ఎవరు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని అన్నారు. సామాజిక మాధ్యమంలో రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన చెడ్డరీత్యా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు

## సమ్మర్ క్యాంపు సందర్శించిన ఎం.ఈ.ఓ.

జగదేవ్ పూర్, ఏప్రిల్ 26, మనం న్యూస్: ఇటిక్యాల పాఠశాలలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును సందర్శించిన ఎం.ఈ.వో మాధవరెడ్డి మాట్లాడుతూ వేసవి సెలవుల్లో సమ్మర్ క్యాంపులో చదువుతో పాటు చిత్రలేఖనం, కంప్యూటర్ విద్య, ఇండోర్ గేమ్స్ నేర్పడం అభినందనీయమని దీనిని ఇటిక్యాల విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తించాలని అన్నారు. పిల్లల్లో అంతర్లీనంగా ఉన్న కళలను వెలికి తీయడానికి సమ్మర్ క్యాంపు ఉపయోగపడుతుందని అన్నారు. భవిష్యత్ అంతా కంప్యూటర్ తో ముడిపడి వున్నదని అందుకే ప్రాథమిక దశ నుండే కంప్యూటర్ పాఠాలు నేర్పుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నేతి శంకర్, ఉపాధ్యాయులు వి నరేందర్, వాలంటీర్ అనురాధ పాల్గొన్నారు






## యుజిసి నీట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

**-కేంద్ర విద్యాశాఖ, ఎన్.టి.ఏ. అధికారులు**

**-వీడియో కాన్ఫరెన్స్‌లో హాజరైన జిల్లా కలెక్టర్ మను చౌదరి**

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 26, మనం న్యూస్: మే 4వ తేదీన నిర్వహించనున్న యుజిసి నీట్ పరీక్షను వకడ్బందీగా నిర్వహించాలని కేంద్ర విద్యాశాఖ, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అధికారులు జిల్లా కలెక్టర్లకు సూచించారు. శనివారం రోజున అన్ని జిల్లాల కలెక్టర్లతో న్యూ ఢిల్లీ నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి హాజరయ్యారు. మే 4వ తేదీన నిర్వహించబోయే యుజిసి నీట్ పరీక్ష పకడ్బందీ నిర్వహణపై కలెక్టర్ కు తగు సలహాలు, సూచనలు జారీ చేశారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బౌంది కలగకుండా పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగడకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ మేరకు అందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలోని రెండు పరీక్ష కేంద్రాలను అన్ని విధాలుగా సిద్ధం చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఈఓ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలోనే భూ సమస్యల పరిష్కారం




**– జిల్లా కలెక్టర్ మను చౌదరి**
**– రైతుకు భూమి ఆత్మ గౌరవం**
**– జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హామీద్**

కొండపాక, ఏప్రిల్ 26, మనం న్యూస్: జిల్లా స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం 2025 తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. శనివారం కుకునూర్ పల్లి కొండపాక మండల కేంద్రంలోనీ రైతు వేదికలో భూ భారతి అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా అదనపు కలెక్టర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి చట్టం గురించి క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ఎంతో మంది భూ సమస్యలు ఎదుర్కొన్న విషయాలను దృష్టిలో ఉంచుకుని గత సంవత్సరం నుండి ఒక సంవత్సరం సుధీర్ఘకాలం ప్రభుత్వం మేధావులు, ప్రజలు, ఇతలరులందరితో చర్చించి సలహాలు, సూచనలు స్వీకరించి అసెంబ్లీలో ప్రవేశపెట్టి 14 ఏప్రిల్ 2025 తేదీ నాడు ఈ భూ భారతి చట్టం అమలులోకి తీసుకురావడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాలలో పైలెట్ ప్రోగ్రామ్ గా తీసుకొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుంది. దానిని పరిశీలించిన అనంతరం రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో రెవెన్యూ సదస్సులో నిర్వహించే ప్రజలను సమస్యలపై ఆర్జీలను స్వీకరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టపోతుందని తెలిపారు. సాదా బైనామాలో తెల్ల కాగితం మీద భూ విక్రయాలు జరిగిన వాటి గూర్చి భూ భారతిలో కొత్త చట్టం తీసుకొచ్చారు. రెవెన్యూ రికార్డులో ఒకరి పేరు మీది ఇంకొకరి రావడం, వారసత్వ పరమైన వాటికి ఈ చట్టంలో వెసులుబాటుతో పాటు డాక్యుమెంట్ వెరిఫై, ఫీల్ ఎంక్వైరీ చేసి, ఇరు వర్గాలను పిలిపించి ఇద్దరి వద్ద డాక్యుమెంట్ వెరిఫై చేసి నిర్ణిత కాల వ్యవధిలో పరిష్కరించే అవకాశం ఈ చట్టంలో కల్పించారు. దీనివల్ల గతంలో కోర్టుకు పోయే కేసులు 99 శాతం జిల్లాలోనే పరిష్కారం అవుతాయన్నారు. భూమికి సంబంధించిన ఎలాంటి విషయాలైనా జిల్లాలో ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్ స్థాయిలో జరుగుతాయని తెలిపారు. గతంలో అన్యాక్రాంతానికి గురైన ప్రభుత్వ భూములను కూడా భూభారతి చట్టం ద్వారా తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని అవకాశం ఉందని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గజెవ్ల్ ఆర్డిఓ చంద్రకళ, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ బట్ట పర్ష రాములు మడుపు రెడ్డి నరేందర్ కాసం నవీన్ కుమార్ కృష్ణారెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్ నరసింహ చారి , మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్ ఎంపీడీవో ఇతర ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు

# ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

**మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు**

దౌల్తాబాద్, ఏప్రిల్ 26, మనం న్యూస్: నేడు మండలంలోని ఆదర్శ పాఠశాల 6వ తరగతిలో ప్రవేశం కొరకు అప్లై చేసుకున్న విద్యార్థులకు ఉదయం 10:00 నుండి 12:00 గంటల వరకు ప్రవేశ పరీక్ష కు అన్ని ఏర్పాట్లు చేశామని మండల విద్యాధికారి గజ్జల కనకరాజు అన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు 7, 8,9,10 తరగతులలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకై ప్రవేశ పరీక్షలు నిర్వహించబడును. ఈ విషయాన్ని గమనించి విద్యార్థుల తల్లిదండ్రులు సకాలంలో పరీక్ష సమయానికి విద్యార్థులు హాజరయ్యేలా చూడాలన్నారు



# పండించిన ప్రతి గింజను కొంటాం

**–లారీల కొరత లేకుండా చూస్తాం**
**–కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ**

సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 26, మనం న్యూస్: రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. రైతులు అధైర్య పడవద్దు అని, అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని చివరి గింజల వరకు ప్రభుత్వం



కొనుగోలు చేస్తుందని అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల గ్రామంలో ఐకెపి సెంటర్ తో పాటు రోడ్లపై ఆరబోసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ఆయన ఆయా శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని అకాల వర్షాల వల్ల దాన్యం తడిసిపోయిందని రైతులు బాధ పడవద్దని తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు లారీల కొరత ఉందని తెలపడంతో ఆయన సివిల్ సప్లై శాఖ అధికారి తనుజ తో ఫోన్లో మాట్లాడి లారీల కొరత లేకుండా చూడాలని రోజుకు మూడు లారీల చొప్పున పంపి ధాన్యాన్ని త్వరితగతిన కొనేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మంద పాండు మండల శాఖ నాయకులు అంజిరెడ్డి, మహేందర్ రెడ్డి,మల్లారెడ్డి మాజీ సర్పంచ్ లు సదాశివరెడ్డి, దేవయ్య, ఏవో నరేష్, డిప్యూటీ ఎమ్మార్వో రాజేశం, ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓ గీత ,నరహరి, కలిముద్దీన్, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఫహల్గాం మృతులకు సంతాపం

మిరుదొడ్డి, ఏప్రిల్ 26, మనం న్యూస్: జమ్మూలోని ఫహల్గామ్ లో మంగళవారం జరిగిన ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మశాంతి కలగాలని మిరుదొడ్డి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉగ్రవాదులు దొంగచాటున వచ్చి పిరికిపంద చర్యలకు పాల్పడడం సరికాదన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మిరుదొడ్డి మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూపాల్ గౌడ్, కిష్టయ్య, ఆరెపల్లి రాజు, సుదర్శన్, కుమార్, మహేందర్ రెడ్డి, భాస్కర్, భూమా గౌడ్, కుమార్, కిష్టయ్య, సత్తయ్యతోపాటు తదితరులు ఉన్నారు.



# ఉగ్రదాడికి నిరసనగా కదం తొక్కిన వ్యాపారులు

పటాన్చెరు, ఏప్రిల్ 26, మనం న్యూస్:పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ హోల్ సేల్ వ్యాపారులు కదం తొక్కారు.శనివారం పటాన్చెరు మార్కెట్ యార్డ్ లో వ్యాపారులంతా ఏకమై నిరసన తెలిపారు.. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో హోల్సేల్ వ్యాపారుల కమిటీ అధ్యక్షులు మల్లికార్జున్ , ప్రధాన కార్యదర్శి విఠల్ రెడ్డి , కోశాధికారి డప్పు యాదయ్య , సభ్యులు బి.గోపాల్, టప్ప ప్రభాకర్, సిహెచ్.సంతోష్, ఎస్కే.యూసుఫ్, ఎర్రోళ్ల గోపాల్, శశికాంత్ రెడ్డి, జాఫర్ ఖాన్, సురేష్, రాఘవరెడ్డి, మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు






# రైతు వేదికల్లో సీఎం ఫోటోలను ఏర్పాటు చేయాలి

**– కాంగ్రెస్ మండల నాయకులు డిమాండ్**

సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 26, మనం న్యూస్: సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతు వేదికలలో సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోటోలను వెంటనే ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు కేదారి సదాశివరెడ్డి, రాజ్ మహమ్మద్, దేవేందర్ రెడ్డిలు అన్నారు. శనివారం సిద్దిపేట రూరల్ మండలం వెంకటాపూర్ గ్రామంలో రైతు వేదిక గోడల మీద పెయింటింగ్ తో సీఎం రేవంత్ రెడ్డి ఫోటోలను ఏర్పాటు చేయాలని కోరుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఉన్న రైతు వేదికలలో రాష్ట్ర సీఎం ఫోటోతో పాటు, వ్యవసాయ శాఖ మంత్రి ఫోటోలు సైతం ఏర్పాటు చేశారని, కానీ సిద్దిపేట జిల్లాలో మాత్రం ఒక్క రైతు వేదికలో కూడా వారి ఫోటోలను ఏర్పాటు చేయకపోవడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు ఫోటోలను ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో తమ ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దుర్గయ్య, చంద్రం, శ్రీకాంత్, నాయకులు మల్లారెడ్డి, మహేందర్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పోచయ్య మరణం బాధాకరం

**మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి**

తొగుట ఏప్రిల్ 26 మనం న్యూస్: అందరితో కలివిడిగా ఉండే వెంకట్రావుపేట కు చెందిన పొట్టనోల్ల పోచయ్య మరణం చాలా బాధాకరమని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మృత దేహాన్ని దర్శించి నివాళి అర్పించారు. వారి కుటుంబీకులకు మనోధైర్యం అందించి తనవంతుగా రెండు వేల ఐదు వందల ఆర్థిక సహాయం అందించారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పోచయ్య కుమారుడు రెండేళ్ల క్రితం రోడ్డు ప్రమాదం లో మరణించగా, నేడు తండ్రి పోచయ్య మరణించడం తో వారి కుటుంబానికి తీరని లోటన్నారు. పరామర్శించిన వారిలో నాయకులు డబ్బికారి పెంటోజీ, బండారు స్వామి గౌడ్, కొమురయ్య, లింగం, ఎల్లయ్య, మల్లయ్య, కనకయ్య, రాజయ్య తదితరులు ఉన్నారు.

# కుల సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ**

సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 26, మనం న్యూస్: కుల సంఘాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ అన్నారు. శనివారం నాడు నారాయణరావుపేట మండలం జక్కాపూర్ గ్రామానికి చెందిన గౌడ, రజక, ఏకలవ్య సంఘాల వారు సిద్దిపేటలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో పూజల హరికృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో వారికి సంబంధించిన అభివృద్ధి పనుల గురించి గత ప్రభుత్వానికి విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని, ఈ ప్రభుత్వంపై నమ్మకంతో ఉన్నామని అన్నారు. పూజల హరికృష్ణ మాట్లాడుతూ జక్కాపూర్ గ్రామం నుండి పెద్ద ఎత్తున గౌడ సంఘం, రజక సంఘం, ఏకలవ్య సంఘ సోదర, సోదరీమణులు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. జక్కాపూర్ గ్రామం వారికి సంబంధించిన కమ్యూనిటి భవనాల అభివృద్ధి గురించి, కుల దైవ టెంపుల్స్ నిర్మాణాల గురించి, కుల సంఘాల ఫంక్షన్ హాల్ అభివృద్ధి పనుల గురించి తమరి దృష్టికి వచ్చిన ప్రతి పనిని తప్పకుండా చేసే బాధ్యత తీసుకుంటానని ఈ సందర్భంగా తెలియజేసారు. గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, మంచి నీటి సమస్య లాంటి కనీస మౌలిక వసతుల కల్పన కోసం తప్పకుండా మొదటి ప్రాధాన్యతలో పరిష్కరానికి కృషి చేస్తామని అన్నారు. అదే విదంగా గతంలో జక్కాపూర్ గ్రామానికి వచ్చినప్పుడు స్థానిక కాంగ్రెస్ నాయకులు హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో భక్తులు హనుమాన్ మాల దారణాలు చేసినప్పుడు మంచి నీటి సమస్య వస్తుందని అన్నారని, దాని కోసం వచ్చే వారం రోజుల్లో అక్కడ బోర్ వెయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాగుల అశోక్, జక్కాపూర్ గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు బోయిని బాలయ్య, మైనారిటీ అధ్యక్షుడు ఎండీ ఇబ్రహీం, యువ నాయకులు పల్లె ప్రశాంత్, గుండెల్లి వేణు, గౌడ సంఘం అధ్యక్షులు పల్లె శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తీగల రమేష్,కోల ఎల్లం, రజక సంఘం అధ్యక్షుడు కారంకంటి పర్శరాములు, కారంకంటి కనకయ్య, లింగయ్య, ఏకలవ్య సంఘం అధ్యక్షుడు బాధనపురం కిష్టయ్య, ఉపాధ్యక్షుడు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటోమోటివ్ పరిశోధన కోసం గీతంలో అత్యాధునిక ఏడీఏఎస్ ప్రయోగశాల

**విజయవంతంగా బహిరంగ ప్రయోగ నిర్వహణ బోధన, పరిశోధనకు ఉపయుక్తం**



పటాన్చెరు ఏప్రిల్ 26మనం న్యూస్: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం (ఈఈసీఈ) అత్యాధునిక అడ్వాన్స్ డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ (ఏడీఏఎస్) ప్రయోగశాలను నెలకొల్పింది. డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి దార్శనిక నాయకత్వంలో ఈ ఆధునిక సౌకర్యాన్ని సమకూర్చుకున్నారు. ఏడీఏఎస్ ల్యాబ్ లో 77 గిగాహెడ్జ్ రాడార్ వ్యవస్థతో సహా అధునాతన స్వల్ప-శ్రేణి రాడార్లు, స్వయంప్రతిపత్తి, సెమీ-అటానమస్ వాహన సాంకేతికతల అభివృద్ధి చెందుతున్న రంగంలో పరిశోధన, ప్రయోగాలకు మద్దతు ఇచ్చే వివిధ మాడ్యూళ్లు ఉన్నాయి. శుక్రవారం ఈ రాడార్ ను ఉపయోగించి అధ్యాపకులు బహిరంగ ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఇది వివిధ రకాల ఆటోమోటివ్ లక్ష్యాలను సంగ్రహించి, డేటా సేకరించగా, దానిని బోధన, పరిశోధన రెండింటిలోనూ వినియోగించుకోనున్నారు.

ఈ ప్రయోగశాల అధ్యాపకులు, విద్యార్థులు పరిశోధనలో చురుకుగా పాల్గొనడానికి, పరిశోధనా పత్రాలను ప్రచురించడానికి తోడ్పడనుంది. అంతేగాక, పరిశ్రమ, ప్రభుత్వ సంస్థల సహకారంతో ఆర్థిక సౌజన్యంతో కూడిన పరిశోధన, కన్సల్టెన్సీ ప్రాజెక్టులను కొనసాగించడానికి గణనీయమైన అవకాశాలను కల్పిస్తుంది. ఈఈసీఈ విభాగంతో పాటు, ఆటోమోటివ్ ఆవిష్కరణ కోసం కృత్రిమ మేధస్సు, లోతైన అభ్యాస పద్ధతులను వర్తింపజేయడానికి వాస్తవ-ప్రపంచ డేటాను అందించడం ద్వారా ఇది కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సీఎస్ఈ) విభాగానికి కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. ఈ కొత్త ఏడీఏఎస్ ప్రయోగశాలతో, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఉన్నత విద్యను అందించడంలో, ఆవిష్కరణ, పరిశోధన, పరిశ్రమ సహకారాలను పెంపొందించడంలో గీతం నిబద్ధతను బలోపేతం చేస్తుందని విశ్వసిస్తున్నారు

# జిల్లాలో నీటి కొరత ఏర్పడకుండా చూడాలి

**-జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్**



సిద్దిపేట, ఏప్రిల్ 26, మనం న్యూస్ ప్రతినిధి: వాతావరణ పరిస్థితుల దృష్ట్యా జిల్లాలో తగ్గిపోతున్న నీటి వనరుల నేపథ్యంలో సిద్దిపేట జిల్లాలో ప్రజలకు నీటి కొరత ఏర్పడకుండా వాచ్ డాగ్ కమిటీలు పని చేయాలని సిద్ధిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. శనివారం రోజున స్థానిక ఐడిఓసిలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా స్థాయి వాచ్ డాగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో నీటి వనరులు తరుగుతున్నందున జిల్లా ప్రజలకు నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా కమిటీ పని చేయాలని సూచించారు. జిల్లాలో రెయిన్ హార్వెస్టింగ్ పై సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా భవన నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడానికి ముందుగానే 300 చ.మీ. కంటే ఎక్కువ ఫ్లాట్ ఏరియా ఉన్న అన్ని భవనాలు రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ కలిగి ఉండేలా చూడాలన్నారు. అన్ని ప్రభుత్వ హాస్టళ్లు, కార్యాలయాల్లో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ఏర్పాటు చేయాలని, వాచ్ డాగ్ కమిటీలు ఎప్పటికప్పుడు జిల్లాలో పర్యవేక్షించాలన్నారు. నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న ప్రజలకు నల్లాల ద్వారా మంచినీరు అందించాలని, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని తెలిపారు. ఏప్రిల్ నెలతో ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ ముగుస్తున్నందున అధికారులకు అందిన దరఖాస్తులపై చర్యలు వేగవంతం చేయాలన్నారు. పెండింగ్ అధికంగా ఉన్న చోట అదనపు సిబ్బందిని నియమించుకొని త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ దేవకిదేవి, డిఆర్డీఓ జయదేవ్ ఆర్య, మిషన్ భగీరథ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మృతదేహంగా కనిపించిన తప్పిపోయిన వ్యక్తి



మిరుదొడ్డి, ఏప్రిల్ 26, మనం న్యూస్: పది రోజుల క్రితం తప్పిపోయిన మతి స్థిమితం లేని మిరుదొడ్డి గ్రామానికి చెందిన వనమ యాదయ్య మృతదేహం అడవిలో లభ్యమైందని మిరుదొడ్డి ఎస్.ఐ. పర్శరాములు తెలిపారు. ఈనెల 14న రాత్రి ఇంటికి రావాల్సిన యాదయ్య ఇంటికి రాకపోవడంతో అతని భార్య బుజ్జమ్మ 16వ తేదీన పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అతని వద్ద ఫోన్ లేకపోవడంతో మిరుదొడ్డి గ్రామ శివారులో గల చిటాయికుంట వద్ద అటవీ ప్రాంతంలో శవాన్ని చూసిన గ్రామస్తులు సమాచారం అందించడంతో పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టండి

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సొప్పదండి విద్యాసాగర్**



నంగునూరు, ఏప్రిల్ 26, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజాక్షేత్రంలో ఎప్పటికప్పుడు ఎండగట్టి బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సొప్పదండి విద్యాసాగర్ పిలుపునిచ్చారు. నంగునూరు మండల కేంద్రంలో శనివారం మండల స్థాయి బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల బీజేపీ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో కాశ్మీరులోని పెహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో అమరులైన పౌరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సొప్పదండి విద్యాసాగర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూరానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు బీజేపీ సాధించేలా కృషి చేయాలని సూచించారు. బీజేపీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి, నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. నంగునూరు మండల బీజేపీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. బీజేపీ మండల శాఖ అధ్యక్షుడిగా చౌడిచర్ల వెంకట్రామిరెడ్డిని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కోల సతీశ్ గౌడ్, బండి రాజు, ముడికె లక్ష్మణ్, నార్లపురం ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి బండి సతీశ్, పప్పు సురేందర్ రెడ్డి, పిల్లి కరుణాకర్, ముక్కెర శ్రవణ్ కుమార్, కోశాధికారిగా బూరుగు శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శులుగా అచ్చిన రవి, కలకుంట్ల స్వామి,భూక్య కృష్ణ, సయాద్ రమేశ్, కార్యవర్గ సభ్యులుగా పంగ నరసింహారెడ్డి, మంత్రి కొమురయ్య, ఇంద్రసేనారెడ్డి, వస్తాదిల యాదగిరి, బంగారం గణేశ్, ఓబీసీ మోర్చా అధ్యక్షునిగా డాబోయిన మధు, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా జ్యోతి రెడ్డి, బీజేవైఎం అధ్యక్షునిగా పులిగిల్ల లింగప్రసాద్, కిసాన్ మోర్చా అధ్యక్షునిగా జీడిపల్లి రజనీకర్ రెడ్డి, ఎస్సీ దళిత మోర్చా అధ్యక్షునిగా బెండల రాజలింగం, ఎస్టీ దళిత మోర్చా అధ్యక్షునిగా మాలోతు రాజేందర్, సోషల్ మీడియా కన్వీనర్ గా గగులోతు మహేశ్ నాయక్, మండల అధికార ప్రతినిధిగా నిమ్మ అక్షిత్ రెడ్డి ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు బీజేపీ జిల్లా నాయకులు వాసర యాదమల్లు, పరకాల తిరుపతిరెడ్డి, పేరాల తిరుపతిరావు, పప్పు సురేందర్ రెడ్డి, గంధం పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



# మే 8న మున్సిపల్ దుకాణాల వేలం

**- మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్**

దుబ్బాక, ఏప్రిల్ 26, మనం న్యూస్: దుబ్బాక పురపాలక సంఘ పరిధిలోని పోచమ్మ దేవాలయం వద్ద గల పురపాలక సంఘం దుకాణాల సముదాయంలో షాప్ నం. 3 ఎస్.సి. షాపు నం. 4 స్వయం సహాయక గ్రూపులకు చెందిన షాపులకు, అదేవిదంగా లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహం వద్ద మొదటి అంతస్తులో గల 6 వాణిజ్య దుకాణముల సముదాయంలో షాప్ నం. 8, 10, 12 జనరల్, షాప్ నం. 9 ఎస్.సి. షాప్ నం. 11 స్వయం సహాయక గ్రూపులు, షాప్ నం. 13 ఎస్.టి. షాప్స్ లకు , రెండు పడక గదుల వద్ద గల 4 వాణిజ్య దుకాణముల సముదాయములో షాప్ నం. 1 వికలాంగులు, షాప్ నం. 5 జనరల్, షాప్ నం. 7 ఎస్.టి. షాప్ నం. 8 నాయిబ్రహ్మణ వాషర్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటిలకు పురపాలక సంఘ కార్యాలయములో మే 8వ తేదీన బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని కమీషనర్ తెలిపారు. ఈ బహిరంగ వేళము ధరఖాస్తు పారములు తేది: 29.04.2025 రోజు ఉదయం: 10.00 గం. ల నుండి తేది: 07.05.2025 రోజు సాయంత్రం 5.00 గం. ల వరకు స్వీకరించబడునని తెలిపారు.



# కార్మిక మేడేను జయప్రదం చేయండి

**సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**

కొమురవెళ్ళి, ఏప్రిల్ 26, మనం న్యూస్: ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ పిలుపునిచ్చారు. శనివారంమండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1886లో అమెరికాలోని చికాగో నగరంలో కార్మికులకు 18 గంటల పని విధానాన్ని వ్యతిరేకంగా 8 గంటల పని విధానం కావాలని కార్మికులు సమ్మె చేస్తే యజమాన్యం పోలీసులతో జరిపిన దాడిలో అమరులైన తమ రక్తాన్ని చిందించి పోరాడి కార్మికులు తమ హక్కులను సాధించుకున్నారని, అప్పటినుండి నేటి వరకు ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో ఉన్న కార్మికులు మే 1వ తేదీ నాడు మే డే ఉత్సవాలు జరుపుకుంటున్నారని అన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కార్మిక వర్గంపై అనేక రకాల భారము మోపుతూ కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చిందని అన్నారు. కార్మికులకు పని గంటలు పెంచి సంఘం పెట్టుకొని హక్కులను కాల రాస్తుందని అన్నారు. వివిధ రంగాల కార్మికులందరూ మేడే ఉత్సవాలు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల కార్యదర్శి కుడిక్యాల బాల్ మోహన్, సీనియర్ నాయకులు మల్లం అంజయ్య, కనకయ్య, ఎల్లయ్య ఉన్నారు.

**ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించలేని ఆర్టీసీ అధికారులు**

# బస్టాండ్ లోపల దుకాణాల నిర్మాణం ఏమిటి

జోగిపేట: ఏప్రిల్ 26:(మనం న్యూస్) :సంగారెడ్డి జిల్లా ఆందోల్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన జోగిపేటలో బస్టాండ్లో ప్రయాణికులకు కుర్చీలు ఏర్పాటు చేయలేని ఆర్టీసీ అధికారులు బస్టాండ్ లోపల దుకాణాలు నిర్మించడం ఏమిటని ప్రజల్లో చర్చనీయంగా మారినది. జోగిపేటకు రోజు దాదాపు 200 బస్సులు వచ్చి వెళ్ళుచుంటాయి కొన్ని సందర్భాలలో ఒకేసారి బస్సులు రావడం వల్ల బస్సులు నిలపడానికి స్థలం లేక రోడ్లపై ట్రాఫిక్ జామైన సంఘటనలు సైతం ఉన్నాయి కొన్ని సందర్భాలలో బస్సులను ఆపాల్సిన స్థలంలో దుకాణాలు నిర్మాణం చేయడం ఏమిటని ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్, సదాశివపేట, సంగారెడ్డి, పటాన్ చెరువు ,మెదక్, పెద్ద శంకరంపేట, నారాయణఖేడ్ తదితర గ్రామాలలో లేనివిధంగా జోగిపేటలో బస్టాండ్ లోపల దుకాణాల నిర్మాణం చేపట్టడం ఏమిటనేది చర్చకు రాగా జోగిపేట ప్రముఖ వ్యాపార కేంద్రం కావడంతో బస్టాండ్ ప్రాంగణంలో బస్సులు నిలపడానికి స్థలం లేనప్పటికీ దుకాణాలు నిర్మించడం ఏమిటి అనేది చర్చ దాదాపు 50 సంవత్సరాల క్రితం నిర్మాణం చేసిన బస్టాండ్ లో దుకాణాలు నిర్మించడమేమిటి అనేది ప్రజలు ఆవేదన వ్యక్తపరిచారు. జోగిపేట బస్టాండ్ లో లోపల దుకాణాల నిర్మాణంపై సంగారెడ్డి డిపో మేనేజర్ ఉపేందర్ ను వివరణ కోరగా కమిటీ సమావేశం చేసి నిర్ణయం తీసుకుందని జిల్లాలో ఎక్కడ లేని విధంగా ఇదేమిటి అని అంటే సరైన సమాధానం తెలుపలేదు.






# ప్రశాంత్ నగర్ అంగన్వాడి కేంద్రాల్లో గ్రాడ్యుయేషన్ డే

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 26, మనం న్యూస్: గర్భిణీ, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వప్న సూచించారు. శనివారం సిద్దిపేట ఐసిడిఎస్ పరిధిలోని వడ్డెర కాలనీ, ప్రశాంత్ నగర్ లోని అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో సూపర్వైజర్ పాల్గొని మాట్లాడారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలని తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రాలకే పంపించాలని, గర్భం దాల్చిన ప్రతి మహిళ సమీపంలోని అంగన్వాడి కేంద్రంలో నమోదు చేసుకోవాలని సూచించారు. బాలింతలు అంగన్వాడి కేంద్రంలోనే మధ్యాహ్న భోజనం చేయాలని తెలిపారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు నిర్వహించే ప్రతి కార్యక్రమం వారి జీవితాంతం తీపి జ్ఞాపకంగా మిగిలిపోతుందని తెలిపారు. వేసవి కాలంలో పిల్లలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి శ్వేత, అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, వినోద, హమీద, పర్వీన్ సుల్తానా, ఆయాలు పాల్గొన్నారు.



## తాడు మన్నూరు, తాలెల్మ గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తుదారుల పరిశీలన

జోగిపేట: ఏప్రిల్ 26:( మనం న్యూస్) : సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం పరిధిలోని తాడుమన్నూర్, తాలెల్మ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల ను గ్రామాలలో ప్రత్యేక బృందం శనివారం పర్యటించి పరిశీలించారు. తాడు మన్నూర్ ,తాలేల్మ గ్రామాలలో ఎంపీఓ సోమనారాయణ, వ్యవసాయ ప్రత్యేక అధికారిని రమాదేవి గ్రామాలలో పర్యటించి దరఖాస్తు దారులు తీసుకోవాల్సిన ఏర్పాట్లపై సూచించారు. కొందరు లబ్ధిదారులు ఇందిరమ్మ దరఖాస్తు చేసినందుకు డబ్బులు చెల్లించాలని కోరగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం బిస్మిట్ లేపిన తర్వాత అంచలవారిగా డబ్బులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు.

## రేషన్ కార్డుల , ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన చేపట్టాలి

**మండల ప్రత్యేక అధికారి శ్రీమతి గీత**





జోగిపేట :ఏప్రిల్ 26 :(మనం న్యూస్) : సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల కేంద్రమైన జోగిపేట లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల పరిశీలన, ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన కార్యక్రమంలో తీసుకోవలసిన జాగ్రత్త పై పంచాయితీ కార్యదర్శి లతో మండల ప్రత్యేక అధికారి శ్రీమతి గీత సమావేశం నిర్వహించారు.

మండల ప్రత్యేక అధికారీ శ్రీమతి గీత అధ్యక్షతన ఏర్పాటు చేసి న సమావేశం లో రేషన్ కార్డుల పరిశీలన పై మండల తహసీల్దార్, డిప్యూటీ ఉప తహశీల్దాదర్ మరియు కార్యాల సిబ్బంది పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు మరియు పరిశీలన చేసి పూర్తి చేయాలని కోరినారు.

అలాగే ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ త్వరగా పూర్తిచేయుటకు పంచాయతీ కార్యదర్శులకు తగు సూచనలు జారీచేశారు.

గ్రామాలలో ప్రజలకు నీటి సంబంధిత సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారీ శ్రీ మతి గీత , ఎంపిడిఓ రాజేష్ , తహసీల్దార్ ఉమాశంకర్, డిప్యూటీ తాసిల్దార్ మధుకర్ రెడ్డి ఎంపీఓ సోమనారాయణ పంచాయతీ కార్యదర్శులు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలి

**-రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలి**

**-జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్**



సిద్దిపేట రూరల్, ఏప్రిల్ 26, మనం న్యూస్: సిద్దిపేట జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నివారణకు అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్డు భద్రత కమిటీ, మత్తు పదార్థాల వినియోగ నివారణకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ నివారణ గురించి మండలాల్లో అవగాహన సదస్సు నిర్వహించే సమయంలో మండల స్థాయి అధికారులను భాగస్వామ్యం చేయాలన్నారు. టీజీ నాబ్ అధికారులకు ఆల్ఫాజోలం, ఇతర డ్రగ్స్ గుర్తించడానికి టెస్టింగ్ కిట్ ఇవ్వడం జరుగుతుందని, జిల్లాలో సిబ్బందికి టెస్టింగ్ పైన అవగాహన కల్పించి వారు క్షేత్ర స్థాయిలో టెస్టింగ్ చేసి డ్రగ్స్ గుర్తించాలన్నారు. అదేవిధంగా జాతీయ రహదారిపై సేఫ్టీ మెథడ్ పాటించాలని, రాజీవ్ రహదారిపై అనధికారిక డివైడర్ కటింగ్ చట్ట ప్రకారం మూసివేయాలన్నారు: కొమురవెల్లి కమాన్ వద్ద బస్టాండ్ లేక చాలా మంది ఇబ్బం ది పడుతున్నారని, ఈ సమస్యను త్వరలో పరిష్కారిస్తామన్నారు. వేసవికాలం దృష్ట్యా అన్ని ఆర్టీసి బస్ స్టేషన్ లలో దాతల సహకారంతో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏసిపి మధు, ట్రాఫిక్ ఏసిపి సురేష్ కుమార్, డిఎం అండ్ హెచ్ ఓ పల్వాన్ కుమార్, జిజిహెచ్ సూపర్ వైజర్ శాంతి తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చి కుక్క స్వైర విహారం

**– గాయపడ్డ పలువురు చిన్నారులు**



మిరుదొడ్డి, ఏప్రిల్ 26, మనం న్యూస్: సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండల కేంద్రంలో పిచ్చికుక్క స్త్వర విహారం చేసి ఆరుగురిపై దాడి చేసింది. ఉదయం వేళలో బయట కూర్చున్న చిన్న పిల్లలపై, మహిళలపై పిచ్చికుక్క దాడి చేయడంతో ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన పది సంవత్సరాలలోపు ఉన్న ముగ్గురు చిన్నారులు బయట ఆడుకుంటుండడంతో పిచ్చికుక్క కరవడంతో వారికి సైతం గాయాలయ్యాయి. వెంటనే గమనించిన స్థానికులు గాయపడిన వారిని సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గ్రామంలో వీధి కుక్కల బెడదతో ఇబ్బందులు పడుతున్నామని చాలాసార్లు అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదంటూ స్థానికులు వాపోయారు. గ్రామ పంచాయతీ సిబ్బంది పిచ్చికుక్కను చంపడం జరిగింది.

# వరంగల్ సభను విజయవంతం చేద్దాం

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప.**

టేక్మాల్ : ఏప్రిల్ 26 ( మనం న్యూస్) టేక్మాల్ వరంగల్లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పెద్ద సంఖ్యలో మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేకత వరంగల్ వేదికగా ఎండగట్టాలని సూచించారు. 27న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని టేక్మాల్ మండల వ్యాప్తంగా గులాబీ జెండా ఎగురవేయాలని పార్టీ శ్రేణులను కోరారు.





## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జర్గానున సామాజిక సామరస్యత యాత్రను

# విజయవంతం చేయండి

అల్లాదుర్గం(మనంన్యూస్) విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఈసామాజిక సామరస్యత యాత్రను విజయవంతం చేయండి. అల్లాదుర్గం.. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన అల్లాదుర్గం మీదిగా. వెళ్తున్న. సామాజిక సామరస్యత యాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర విశ్వహిందూ పరిషత్ సత్సంగ్ ప్రముక్ రామ్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా శనివారం అల్లాదుర్గంలోని మార్కండేయ ఆలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూజాతి ఐక్యతకు, కులాలకు రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ యాత్రకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై స్వాగతం పలికి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యచరణ కమిటీ బాధ్యతలు కే బ్రహ్మం, బసన్న గారి బలరాం, కాల రాములు, పాండు హనుమ నాయక్, రమేష్, నర్సింలు, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారునెల 30వ తేదీన అల్లాదుర్గం మీదిగా. వెళ్తున్న. సామాజిక సామరస్యత యాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర విశ్వహిందూ పరిషత్ సత్సంగ్ ప్రముక్ రామ్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా శనివారం అల్లాదుర్గంలోని మార్కండేయ ఆలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూజాతి ఐక్యతకు, కులాలకు రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ యాత్రకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై స్వాగతం పలికి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యచరణ కమిటీ బాధ్యతలు కే బ్రహ్మం, బసన్న గారి బలరాం, కాల రాములు, పాండు హనుమ నాయక్, రమేష్, నర్సింలు, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**– గజ్వేల్ డివిజన్ కు 14 రోటోవేటర్లు మంజూరి**




గజ్వేల్, ఏప్రిల్ 26, మనం న్యూస్: రైతు సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ పెద్దపీట వేస్తున్నట్లు డిసిసి అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ లతో కలిసి మండల పరిధిలోని 9 మంది మహిళా రైతులకు రోటోవేటర్లు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గజ్వేల్ డివిజన్ పరిధిలో 14 రోటోవేటర్లు మంజూరి కాగా, వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 50 శాతం సబ్సిడీ అందజేస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళా రైతులను ప్రోత్సహించే క్రమంలో ప్రత్యేక దృష్టి సారించి ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉత్పాదకతను పెంచడానికి వ్యవసాయ యంత్రాల ప్రాముఖ్యత ఎంతో ఉంటుండగా, ఈ అవకాశాన్నీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అయితే వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ కూలీల కొరత అధిగమించడం, అధిక దిగుబడులు సాధించడం లక్ష్యంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా రైతులు పండించిన ప్రతి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుండగా, రబీ సీజన్ దృష్టిలో పెట్టుకొని అవసరమైన ప్రతిచోట వరి ధాన్యం కేంద్రాలను ఏర్పాటుచేసి మద్దతు ధర కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అక్కారం యాదగిరి, నాయకులు సుఖేందర్ రెడ్డి, జగదేవపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, నక్క రాములు గౌడ్, గుంటుకు శ్రీనివాస్, రేగోండ గౌడ్, జహీర్, ఎక్బల్, రమేష్ గౌడ్, శివారెడ్డి, వూడేా శ్రీనివాస్ రెడ్డి, నేత నాగరాజు, శ్రీగిరిపల్లి కుమార్, డప్పు గణేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ అభివృద్ధి నిధులపై ఉన్నత స్థాయి సమీక్ష జరపాలి

గజ్వేల్, ఏప్రిల్ 26, మనం న్యూస్: తెలంగాణలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను అన్ని రంగాల్లో సరైన వినియోగం జరిగే విధంగా రాష్ట్రస్థాయిలో దళిత అభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష జరపాలని గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శిజీవి సూర్యకిరణ్ , అంబేద్కర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అస శ్రీరాములు, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ లు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్యను హైదరాబాదులో ఆయన కార్యాలయంలో శనివారం కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. ప్రతి ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన నిధులు సరియైన పద్ధతిలో వినియోగిస్తున్నారా లేదా అనే అంశాన్ని కమిషన్ పర్యవేక్షించాలి. గతంలో చాలా సందర్భాల్లో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర కార్యక్రమాలకు దారిమళ్ళించినట్లు చర్చల్లో ఉంది. అంశం పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. విద్యాపరంగా హాస్టల్లో మెరుగైన వసతులు ఏర్పాటు చేయటానికి ఇంకా అదనంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది .. ఇప్పటికే చాలా హాస్టల్లో బాలికల హాస్టల్లో బాత్రూంలో మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్న సంగతి అందరికీ తెలుసు సాధ్యమైనంతవరకు విద్యకు సంబంధించిన అంశాలతో పాటు మౌలిక సదుపాయాల కూడా ప్రాధాన్యతనివ్వడం చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. వీటితోపాటు ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ఎస్సీ ఎస్టీలకు ఇచ్చిన హామీల అంశాల పై చర్చించాలని కోరారు.



# మండల స్థాయిలో అంగన్వాడి ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ డే

**సిడిపిఓ ఎల్లయ్య**

దౌల్తాబాద్, ఏప్రిల్ 26, మనం న్యూస్: మండల స్థాయిలో అంగన్వాడీ , పూర్వ ప్రాథమిక పాఠశాల ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించిన సిడిపిఓ ఎల్లయ్య. శనివారం మండల కేంద్రంలోని ఏఆర్ గార్డెన్ లో అంగన్వాడీ పిల్లలు అతిధులకు పుష్ప గుచ్చమ్ ఇచ్చి,స్టేజి పైకి ఆహ్వానించారు. అలాగే పిల్లల వెల్కమ్ సాంగ్ ప్రదర్శన తర్వాత, జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించమన్నారు. పిల్లలకు ప్రీస్కూల్ మెటీరియల్ ప్రదర్శిస్తూ ఆటలు, పాటలు కార్యక్రమాలను వారి తల్లిదండ్రుల ఆధ్వర్యంలో నిర్వహించడం ద్వారా తల్లిదండ్రులకు చాలా సంతోషాన్ని ఇస్తుందన్నారు.అలాగే స్కూల్ పిల్లలకు ప్రోగ్రెస్ కార్డులు ఇవ్వడం జరిగింది. పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లల ఆటలు,పాటలు, నాటకీయ ప్రదర్శన లు చూసి చాల మురిసిపోయారు. వారు మాట్లాడుతు ఈ విధముగా పిల్లల మానసిక,శారీరక ఎదుగుదల ఆక్టివిటీ లు అంగన్వాడీ సెంటర్ లలో చేయడం చాలా సంతోషకరం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో చంద్రశేఖర్ , ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ , మెడికల్ ఆఫీసర్ నాగరాజు , రిలయన్స్ డిస్టిక్ కోఆర్డినేటర్ రాజలింగం ,పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ వెంకటప్రసాద్ ,బ్లాక్ కోఆర్డినేటర్ శ్యాంసన్ ,రిలయన్స్ ఫౌండేషన్ బ్లాక్ కో ఆర్డినేటర్ భాస్కర్ ల్ ,సరిత నాగరాజు జిల్లా మహిళా సాధికారిక సంస్థ , దౌల్తాబాద్ మండలం సూపర్వైజర్ గిరిజ ,చంద్రకళ ,అంతుల్ రేణుక,స్వరూప,రాజేశ్వరి,హెల్త్ సూపర్ వైసర్ గీత భవని,లబ్దిదారులు ,పిల్లలువారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభకు తరలిరండి



పటాన్చెరు ఏప్రిల్ 26మనం న్యూస్ : సంగారెడ్డి జిల్లాపటాన్ చెరు నియోజకవర్గం నుండి చలో వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభకు బి.ఆర్.ఎస్ యువ నాయకులు సాయి చరణ్ గౌడ్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన గులాబీ రంగు కార్లను తన నివాసం నుండి జెండా ఊపి ప్రారంబించిన మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ,పటాన్చెరు నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి గారు.ఈ కార్యక్రమం లో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి,తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి,తెల్లాపూర్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్.రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య,ఆఖిగి కోఆర్డినేటర్ చిన్న, తెలంగాణ ఉద్యమకారుడు సీనియర్ ఆఖి పార్టీ నాయకులు శ్రీధర్ చారి,,యువ నాయకులు పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు

# అమీన్పూర్ లోని ప్రభుత్వ భూమిని కాపాడాలి

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.**

సంగారెడ్డి ఏప్రిల్ 26 మనం న్యూస్ ప్రతినిధి. అమీన్పూర్ మండలంలోని ఉన్న ప్రభుత్వ భూములను కాపాడాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ అమీన్పూర్ మండలం పరిధిలోని 993 సర్వే నెంబర్ ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించిన భూములలో బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ భూములలో , కేవలం ప్రభుత్వ అవసరాలకు నిమిత్తం మాత్రమే వాడుకుంటారని, అక్కడ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని ఆదేశించారు. గుర్తించిన ప్రభుత్వ భూముల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఫెన్సింగ్ ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆమె వెంట స్థానిక ఆర్డిఓ రవీందర్ రెడ్డి,తాహసిల్దార్ వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ, సర్వే సిబ్బంది పాల్గొన్నారు..



# సాఫ్ట్ బాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక



నంగునూరు, ఏప్రిల్ 26, మనం న్యూస్: నంగునూరు మండల పరిధిలోని గట్ల మల్యాల ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో శనివారం సిద్దిపేట జిల్లా సాఫ్ట్ బాల్ క్రీడలకు క్రీడాకారుల ఎంపికను నిర్వహించారు. సిద్దిపేట జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి కైలాసం, ప్రధాన కార్యదర్శి రేణుక ఆధ్వర్యంలో 11వ జూనియర్స్ ఇంటర్ డిస్టిక్ సాఫ్ట్ బాల్ క్రీడలకు బాల బాలికలను ఎంపిక చేశారు. జిల్లాలో వివిధ మండలాల నుంచి ఈ ఎంపిక పోటీలకు వందమంది క్రీడాకారులు హాజరయ్యారు. హాజరైన క్రీడాకారులకు సాఫ్ట్ బాల్ క్రీడలో పోటీలు నిర్వహించి జిల్లా టీంలను ఎంపిక చేశారు. ఈ పోటీలలో ప్రతిభ చూపిన క్రీడాకారుల నుంచి బాల బాలికల టీంలకు క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు మే రెండవ తేదీ నుంచి నాలుగవ తేదీ వరకు జగిత్యాల జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నేతి కైలాసం, రేణుక తెలియ జేశారు. బాలికల టీంకు ఎంపికైన క్రీడాకారులకు గట్లమల్యాలలో శనివారం నుండి 5 రోజుల పాటు బాలికలకు సాఫ్ట్ బాల్ శిక్షణ శిబిరం నిర్వహిస్తారని తెలిపారు. హాజరైన క్రీడాకారులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో సతీష్ కుమార్, దర్శనాల రాజ్ కుమార్, కోచ్ నవీన్, ఓం ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.